క్లుప్తంగా

పింఛన్ల పంపిణీ పరిశీలన



నగదు అందజేస్తున్న డీఆర్‌డీఏ పీడీ విద్యాసాగర్

గార: మండల కేంద్రం గారలో శుక్రవారం ప్రారంభమైన వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీని డీఆర్‌డీఏ పీడీ విద్యాసాగర్ పరిశీలించారు. వలంటీర్లు పంపిణీ చేస్తున్న తీరుపై లబ్ధిదారులతో మాట్లాడారు. ఆయనతో పాటు ఎంపీడీవో సంజీవ రమణయ్య, అధికారులు పాల్గొన్నారు.

23న వాకర్స్ ఇంటర్నేషనల్ సదస్సు



ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

శ్రీకాకుళం: వాకర్స్ ఇంటర్నేషనల్ కాన్వకేషన్ సమావేశాలు ఈ నెల 23, 24 తేదీల్లో విశాఖపట్నంలో జరుగుతాయని వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్లు జి.ఇందిరాప్రసాద్, కె.వి.రమణమూర్తి, పి.జి.గుప్తా తెలిపారు. ఈ మేరకు శుక్రవారం శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్టార్ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు ఎస్.జోగినాయుడు, కార్యదర్శి జి.సంతోష్‌కుమార్, కోశాధికారి బి.దేవీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు ఆరోగ్య పరీక్షలు



పెంట గ్రామంలో రోగులను పరీక్షిస్తున్న సిబ్బంది

జి.సిగడాం: బాతువ, జి.సిగడాం, పెంట, పాలఖండ్యాం గ్రామాల్లో శుక్రవారం రోగులకు ఆరోగ్య పరీక్షలను సిబ్బంది చేపట్టారు, మంచాలకు పరిమితమైన రోగులకు వారి ఇంటివద్దకు వెళ్లి వైద్యసేవలు అందించారు. ఎంఎల్‌హెచ్‌పీ సుభాషిణి, హెల్త్‌అసిస్టెంట్ భాస్కరరావు, ఏఎన్‌ఎం జి.భవాని, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి



ఫీజు డబ్బులను విద్యార్థినికి అందజేస్తున్న ప్రిన్సిపాల్ అన్నా శామ్యూల్ లెంక

జి.సిగడాం: స్థానిక మోడల్ పాఠశాల వసతి గృహంలో ఉంటూ ఇంటర్ చదవుతున్న బాలికలు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రిన్సిపాల్ అన్నా శామ్యూల్ లెంక అన్నారు. మొదటి, ద్వితీయ సంవత్సరాలు చదువుతున్న బాలికలకు వివిధ అంశాలపై శుక్రవారం పోటీ పరీక్షలు నిర్వహించిన విజేతలకు బహుమతులు అందజేశారు. పరీక్ష ఫీజు చెల్లించిన వారికి తిరిగి ఫీజు డబ్బులు ఎనిమిదేసి వందలను అందజేశారు. ఫీజు మొతం ప్రభుత్వమే భరిస్తుండడంతో డబ్బులను తిరిగి ఇచ్చేస్తున్నట్టు పేర్కొన్నారు. వార్డెర్ కుమారి ఉన్నారు.

పేదరికం జయించి.. ఉద్యోగం సాధించి..



మౌనిక

శ్రీకాకుళం కల్చరల్: పేదరికంలో ఉన్నా కృషి, పట్టుదలతో శ్రమిస్తే విజయం సొంతమవుతుందని నిరూపించింది ఓ విద్యార్థిని, పలాసకు కె.కృష్ణవేణి, పురుషోత్తం రోజువారీ కూలీలు. వీరి కుమార్తె మౌనిక ఇటీవల జరిగిన కేంద్రీయ విద్యాలయ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఉద్యోగం కైవశం చేసుకుంది. గురువారం విశాఖలో జరిగిన రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో నియామక పత్రం అందుకుంది. విజయనగరం కేంద్రీయ విద్యాలయంలో పోస్టింగు ఇచ్చారు. ఈనెల 21న ఉద్యోగంలో చేరనున్నట్లు మౌనిక తెలియజేసింది.

బయట గ్యాంగులపై నిఘా



సీఐ బాబ్జీరావు

శ్రీకాకుళం క్రైమ్ : బయట నుంచి వచ్చే గ్యాంగులపై ఎస్పీ ఆదేశాలతో నిఘా పెట్టామని శ్రీకాకుళం సీసీటీఎస్ స్టేషన్ సీఐ బాబ్జీరావు అన్నారు. శుక్రవారం ఆయన చాంబరులో విలేకరులతో మాట్లాడుతూ ప్రాపర్టీ కేసుల్లో తీవ్రంగా ఉన్నవాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిందిగా అడిషనల్ ఎస్పీ (క్రైమ్) టి.పి. విఠలేశ్వరరావు మార్గదర్శకాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. జిల్లాలోని ముఖ్యకేంద్రాలు, బస్టాండు, రైల్వేస్టేషన్ వంటి కూడళ్లలో ప్రజలను అవగాహనపరిచేందుకు కరడుగట్టిన నేరస్తులు-క్రిమినల్ గ్యాంగ్స్ ముఖచిత్రాలు వివరాలతో కూడిన ఫ్లెక్సీలను ఏర్పాటుచేశామన్నారు. నేరస్తులకు సంబంధించి ఎటువంటి సమాచారం ఉన్నా 63099 90835 నంబర్‌కు తెలియజేయవచ్చన్నారు.



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): కార్యక్రమంలో పాల్గొన్న ఎం.వి.పద్మావతి, పార్టీ నాయకులు



గార: జెండా ఆవిష్కరిస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి



జి.సిగడాం: సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు



ఎచ్చెర్ల క్యాంపస్: సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ చిరంజీవి

మళ్లీ జగనన్ననే గెలిపిద్దాం



శ్రీకాకుళం రూరల్: మాట్లాడుతున్న యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

శ్రీకాకుళం రూరల్: భవిష్యత్‌తరాలు బాగుండాలంటే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డినే మళ్లీ గెలుపించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని వైఎస్సార్ సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. శుక్రవారం కిల్లిపాలెం సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గతంలో ప్రభుత్వం చేయలేని విధంగా ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ నాలుగున్నర ఏళ్లల్లో 90 శాతం హామీలను నెరవేర్చిన ఘనత ఒక్క జగనన్నకే సాధ్యపడిందన్నారు. శ్రీకాకుళం నియోజకవర్గంలో మంత్రి ధర్మాన ప్రసాదరావుతోనే అభివృద్ధి సాధ్యపడిందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రుప్పదివ్య, పార్టీ నాయకులు తంగి ఈశ్వరరావు, తంగి శ్రీపతి, తంగి రవి తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): సంక్షేమ పథకాల సొమ్మును మహిళల ఖాతాల్లోనే జమచేసి కుటుంబాన్ని ముందుకు నడిపిస్తున్న ఘనత వైఎస్సార్ సీపీ పథకానికే దక్కుతుందని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎం.వి.పద్మావతి అన్నారు. నగరంలోని 23వ డివిజన్ మండలవీధి సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు చౌదరి సతీష్, సాధు వైకుంఠరావు, ఎమ్మెస్సార్, రౌతు శంకరరావు, రెడ్డి శ్రీనివాసరావు, వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

గెడ్డకంచరాంలో..

జి.సిగడాం: గెడ్డకంచరాం గ్రామ సచివాలయంలో వై ఏపీ నీడ్ జగన్ కార్యక్రమాన్ని మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యులు కాయల రమణ, జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ నిర్వహించారు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేశారన్నారు. డీసీఎంఎస్ డైరెక్టర్ నక్క ప్రసాదరావు, ఎంపీటీసీ సభ్యురాలు పరసరాపు మంగమ్మ, పీఏసీఎస్ చైర్మన్లు ఏర్నేన ప్రకాశరావు, పల్లేడ సన్యాసిరావు, మీసాల రాంబాబు, పంచాయతీ కార్యదర్శి కిమిడి హైమావతి పాల్గొన్నారు.

గార: పారదర్శకంగా పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి అన్నారు. శుక్రవారం గార మండలం కొత్తూరు- సైరిగాం సచివాలయంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఇంటికీ పథకాలు పారదర్శకంగా అందించడంలో ప్రభుత్వం విజయవంతమైందన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ పీస గోపి, సర్పంచ్ మార్పు రమణ, ఎంపీటీసీ పొదిలాపు మల్లేసు, వైస్ ఎంపీపీ అరవల రామకృష్ణ, అంధవరపు బాలకృష్ణమూర్తి, అంపోలు సర్పంచ్ గొండు జయరాం, యాళ్ల నారాయణమూర్తి, గుజ్జల అప్పలరాజు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం

ఎచ్చెర్ల క్యాంపస్: అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వ ప్రాధాన్యత ఇస్తోందని ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి అన్నారు. బొంతలకోడూరులో శుక్రవారం వై నీడ్స్ ఏపీ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. గురువారం రాత్రి పల్లెనిద్ర చేసిన ఆయన.. సహఫంక్తి భోజనాలు చేశారు. వైఎస్సార్ కాంగ్రె స్ పార్టీ జెండా ఎగురవేశారు. పార్టీ బలోపేతానికి సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ముద్దాడ శంకర్, జేసీఎస్ కన్వీనర్ మూగి శ్రీరాములు, సర్పంచ్ పంచిరెడ్డి రాంబాబు, ఎంపీటీసీ సభ్యుడు మాడుగుల జగదీశ్వరరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న సాయికుమార్

అభివృద్ధి పథంలో ఆంధ్రప్రదేశ్

రణస్థలం: గతంలో ఎన్నడూ లేనంతగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ అన్నారు. చిల్లపేటరాజాం పంచాయతీలో ఏపీ వై నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంక్షేమ పథకాల వివరాలను ప్రదర్శించారు. పార్టీ జెండాను ఆవిష్కరించి గ్రామ పెద్దలతో గ్రామాభివృద్ధిపై మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా.. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, పార్టీ మండలాధ్యక్షుడు మహంతి పెదరామినాయుడు జేసీఎస్ ఇన్‌చార్జి చిల్ల వెంకటరెడ్డి, సర్పంచ్ కంబపు నర్సింహులు రెడ్డి, పార్టీ నాయకులు మైలపల్లి కామరాజు, ఆళ్ల రవిరెడ్డి, లక్ష్మణరెడ్డి, చిల్ల లక్ష్మంనాయుడు, పెద్దనాయుడు, వెంకటరెడ్డి, కురిమిన గోవింద, సీరపు అప్పారావు, అప్పన్న, రమణ, గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు ఉన్నారు.

ఎయిడ్స్‌కు నియంత్రణ ఒక్కటే మార్గం



శ్రీకాకుళం: ఏడు రోడ్ల కూడలిలో మానవహారంగా ఏర్పడిన రిమ్స్ నర్సింగ్ విద్యార్థులు

శ్రీకాకుళం న్యూకాలనీ: ప్రాణాంతకమైన ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ (అటానమస్) కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సూర్యచంద్రరావు పిలుపునిచ్చారు. శుక్రవారం ఎయిడ్స్ డే సందర్భంగా కళాశాల జంతుశాస్త్ర విభాగం, రెడ్ రిబ్బన్ క్లబ్, ఎన్‌ఎస్‌ఎస్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పైడి శంకర్‌నారాయణ, అకాడమిక్ కో-ఆర్డినేటర్ సీహెచ్ కృష్ణారావు, ఎన్‌ఎస్‌ఎస్ పీవో డాక్టర్ రుద్రమరాణి, జువాలజీ విభాగం హెచ్‌ఓడీ ఐ.హేమపద్మజ, ఆర్‌ఆర్‌సీ కోఆర్డినేటర్ రవికుమార్, సీఈఓ ఆదిలక్ష్మి, అధ్యాపకులు పాల్గొన్నారు.

అవగాహనతోనే ఎయిడ్స్ దూరం

శ్రీకాకుళం: ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్, డీఎంహెచ్‌వో బి.మీనాక్షి అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా శ్రీకాకుళం రిమ్స్ నర్సింగ్ ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి వచ్చిన తర్వాత నివారణకు తీసుకునే చర్యలు కంటే, వ్యాధి రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టడం ముఖ్యమన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు పద్మావతి, సునీత, ఉషా తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం: ఎయిడ్స్ వ్యాధి పట్ల అప్రమత్తత అవసరమని లయన్స్‌క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అధ్యక్షుడు పొన్నాడ రవికుమార్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా శుక్రవారం శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు బమ్మిడి అప్పలనాయుడు, లయన్స్ క్లబ్ మెంటార్ నటుకుల మోహన్, జోన్ చైర్మన్ డాక్టర్ బాడాన దేవభూషణరావు, సెక్రటరీ రాంగోపాల్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ రహిత సమాజమే లక్ష్యం

ఎచ్చెర్ల క్యాంపస్: ఎయిడ్స్ రహిత సమాజమే అందరి లక్ష్యం కావాలని శ్రీకాకుళం రాజీవ్‌గాంధీ విజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ట్రిపుల్ ఐటీ) ఎస్‌ఎంపురం క్యాంపస్ డైరెక్టర్ కొక్కిరాల వెంకట గోపాల ధనబాలాజీ అన్నారు. ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ సేవాపథకం వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. కొన్నేళ్ల క్రితం ఎయిడ్స్ సమాజాన్ని పట్టిపీడించిందని, ప్రస్తుతం ప్రజల్లో అవగాహనతో పూర్తిగా అదుపులోకి వచ్చిందన్నారు. ఈ వ్యాధిపై సమాజంలో చైతన్యం తీసుకు రావల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. కార్యక్రమంలో ఓఎస్‌డీ ఎల్.సుధాకర్‌బాబు, ఏవో ముని రామకృష్ణ, డీన్ మోహన్ కృష్ణ పాల్గొన్నారు.



శ్రీకాకుళం న్యూకాలనీ: బహుమతి అందజేస్తున్న ప్రిన్సిపాల్ సూర్యచంద్ర



ఎచ్చెర్ల క్యాంపస్:మాట్లాడుతున్న ధనబాలాజీ

నేటి నుంచి ఓటరు నమోదు శిబిరాలు



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో రంగయ్య

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ఓటరు నమోదు, జాబితాలో సవరణల కోసం ఈ నెల 2, 3 తేదీల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ అధికారులను ఆదేశించారు. ఈఆర్వోలు, ఏఈఆర్వోలతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎల్‌ఓలు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉండాలన్నారు. జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, ప్రత్యేక ఉప కలెక్టర్ జయదేవి, జెడ్పీ సీఈఓ వెంకట్రామన్ పాల్గొన్నారు.

శ్రీకాకుళం రూరల్: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ నెల 2, 3 తేదీల్లో ఓట్ల నమోదుకు ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహించనున్నట్లు ఆర్డీఓ రంగయ్య తెలిపారు. ఈ మేరకు తహశీల్దార్ కార్యాలయంలో బీఎల్‌వోలతో సమావేశమయ్యారు. కార్యక్రమంలో తహశీల్దార్లు ఎస్.వెంకట్రావు, రామారావు, రాజు, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ రాజు పాల్గొన్నారు.

ఈవీఎంలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న అధికారులు

శ్రీకాకుళం రూరల్: కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ ఆదేశాల మేరకు శ్రీకాకుళం తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఈవీఎంలు, వీవీప్యాట్‌లపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్.వెంకటరావు, సూపరింటెండెంట్ రాజు, ఆర్‌ఐలు శంకర్, ప్రకాశ్, వీఆర్వోలు గణేష్, ప్రసాద్ పాల్గొన్నారు.

నగర ప్రవేశ మార్గాల్లో స్వాగత ద్వారాలు



స్వాగత ద్వారా నమూనా చిత్రం

- రూ.1.5కోట్లతో అంచనాలు
- మున్సిపాల్ సాధరాణ నిధులతో పనులు

శ్రీకాకుళం: నగరానికి ప్రవేశ మార్గాలుగా ఉన్న ఐదు చోట్ల స్వాగత ద్వారాలు నిర్మించాలని నగర పాలక సంస్థ అధికారులు నిర్ణయిచారు. ఒక్కొక్క ద్వారానికి రూ.30 లక్షల ఖర్చు అవుతుందని, ఇంజినీరు అధికారులు అంచనాలు రూపొందించగా నగర పాలక ప్రత్యేకాధికారి, జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ వాటిని ఆమోదించారు. నవభారత్ జంక్షన్, కొత్తరోడ్డు జంక్షన్, పెద్దపాడు జంక్షన్, అరసవల్లి జంక్షన్, వప్పంగి వంతెన జంక్షన్‌లలో వీటిని నిర్మించాలని నిర్ణయించారు. వీటి డిజైన్లను ఇప్పటికే ఆమోదించారు. ద్వారాలు అత్యంత సుందరంగా ఉండేలా చూడటంతో పాటు ప్రత్యేక లైటింగ్, అందంగా మొక్కలు నాటాలని ప్రణాళికలు సిద్ధం చేశారు. నగర సుందరీకరణలో భాగంగా నగర పాలక సంస్థ సాధారణ నిధులతో ఈ పనులు చేపట్టనున్నారు. త్వరలోనే టెండర్లు పూర్తి చేసి మార్చి 31లోగా పనులు పూర్తి చేసేలా లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు. ఈ విషయమై కమిషనర్ చల్లా ఓబులేషు మాట్లాడుతూ పట్టణ సుందరికరణలో పనులు చేపడుతున్నామని, పది రోజుల్లోగా టెండర్ ప్రక్రియ పూర్తిచేస్తామని చెప్పారు.

ఆడుదాం-ఆంధ్ర పోటీలకు

పేర్లు నమోదు చేసుకోవాలి



మాట్లాడుతున్న ఎంపీడీవో నిశ్చల

జి.సిగడాం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న 'ఆడుదాం- ఆంధ్ర'క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్నవారు తమ పేర్లను సంబంధిత సచివాలయంలో నమోదు చేసుకోవాలని ఎంపీడీవో కె.నిశ్చల సూచించారు. మండలాభివృద్ధి కార్యాలయంలో పాఠశాలల పీడీలు, సచివాలయాల ఉద్యోగులతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 15వతేదీ వరకు పేర్లను నమోదు చేసుకోచ్చన్నారు. సచివాలయం పరిధిలో వివిధ రకాల క్రీడా పోటీలను నిర్వహిస్తామన్నారు. ఆటలు ఆడే మైదానంలో మౌలిక సదుపాయలను కల్పించాలని సిబ్బంది సూచించారు. మండల పంచాయతీ అధికారి ఎస్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

9 నుంచి ప్రవచనాలు

శ్రీకాకుళం కల్చరల్ : బాపూజీ కళామందిర్‌లో ఈ నెల 9 నుంచి 11 వరకు జగద్గురు ఆదిశంకరాచార్య స్తోత్రవైభవంపై పాశర్లపాటి శ్రీనివాస బంగారయ్య శర్మచే ప్రవచనాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి రోజూ సాయంత్రం 6-30 గంటలనుంచి ప్రవచనాలు జరుగుతాయని పేర్కొన్నారు. గుజరాతిపేట రాజరాజేశ్వరీ లలితా మహాత్రిపుర సుందరి దేవీపీఠం, ఉపనిషన్మందిరం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం రేపు

జి.సిగడాం: మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో అన్ని గ్రామాలకు ఈ నెల మూడో తేదీన సరఫరాను నిలిపి వేయనున్నట్టు డీఈఈ ఎస్.భయ్యంనాయుడు శుక్రవారం తెలిపారు. మరమ్మతు పనులు చేపడుతున్నందున ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకూ సరఫరాను నిలిపి వేస్తామని.. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

రాష్ట్ర కబడ్డీ పోటీల్లో జిల్లా జట్టు ప్రతిభ



రన్నరప్ ట్రోఫీ అందుకుంటున్న జిల్లా బాలికల జట్టు

శ్రీకాకుళం న్యూకాలనీ: ఏపీ రాష్ట్రస్థాయి సీనియర్స్ మహిళల కబడ్డీ చాంపియన్‌షిప్-2023 పోటీల్లో శ్రీకాకుళం జిల్లా ద్వితీయ స్థానంలో నిలిచింది. కర్నూలు జిల్లా గోనెగండ్లలో నవంబర్ 29 నుంచి డిసెంబర్ 1 వరకు జరిగిన పోటీల్లో మహిళల జట్టు రన్నరప్‌గా నిలిచి రజత పతకం సాధించింది. విజయనగరంతో జరిగిన ఫైనల్‌పోరులో ఒక్క పాయింట్ తేడాతో ఓటమిపాలైంది. జిల్లా జట్టు రాణింపు పట్ల జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ధర్మాన రామలింగనాయుడు, కార్యదర్శి సాధు శ్రీనివాసరావు, సాధు ముసలినాయుడు, నక్క రామకృష్ణ, సంఘ ప్రతినిధులు, పీడీ, పీఈటీలు హర్షం వ్యక్తంచేశారు.

6 నుంచి ఆరాట్టు బ్రహ్మోత్సవాలు

శ్రీకాకుళం కల్చరల్: బలగ అయ్యప్పస్వామి దేవాలయంలో ఈ నెల 6 నుంచి 15 వరకు ఆరాట్టు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు రెడ్డి చిరంజీవులు, దానేటి రాజారావు, అర్చకులు శంకరనారాయణశర్మ తెలిపారు. 10 రోజుల పాటు శతకలశాభిషేకం, పంచామృతాభిషేకాలు జరుగుతాయని పేర్కొన్నారు. 15న ఉత్సవమూర్తితో నాగావళి నదిలో సహస్రకలశారాధన నిర్వహిస్తామని చెప్పారు. భక్తులంతా పాల్గొనాలని కోరారు.

సంతోషిమాతకు కార్తీక పూజలు

శ్రీకాకుళం కల్చరల్ : పాత శ్రీకాకుళంలో సంతోషమాత అమ్మవారి ఆలయంలో కార్తీక మాస మూడో శుక్రవారం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు మోదుకూరి కిరణ్‌శర్మ నేతృత్వంలో మూలవిరాట్టుకు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం పూలతో అలంకరించారు.



అమ్మవారికి హారతి ఇస్తున్న అర్చకులు